సంగారెడ్డి/సంగారెడ్డి కలెక్టరేట్: ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద మహాత్మా జ్యోతి రావ్ పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న మంత్రి దామోదర రాజనర్సింహ, ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, అదనపు కలెక్టర్లు

మునిపల్లి : మల్లారెడ్డిపేట ప్రభుత్వ పాఠశాలల్లో పూలే జయంతి నిర్వహిస్తున్న ప్రిన్సిపాల్, విద్యార్థులు

సదాశివపేట : పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

జహీరాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు

పూలేకి ఘన నివాళి

సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా శుక్రవారం మహాత్మా జ్యోతిబాపూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. విగ్రహాలు, చిత్రపటాలకు అధికారులు, ప్రజాప్రతినిధులు నివాళులర్పించారు. పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేశారన్నారు. దేశంలో సమానత్వం కోసం అవిశ్రాంతంగా పోరాడిన గొప్ప సంఘ సంస్కర్త అని కొనియాడారు.

- సంగారెడ్డి జిల్లా నెట్‌వర్క్, నమస్తే తెలంగాణ, ఏప్రిల్ 11

జిన్నారంలో పార్టీ శ్రేణులతో కలిసి మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ పటాన్‌చెరు కో-ఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి

కంబిలో పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

రామచంద్రాపురం : బీహెచ్ఈఎల్‌లో నివాళులర్పిస్తున్న ఉద్యోగులు

జహీరాబాద్ : న్యాల్‌కల్ మండలంలోని మల్లి గ్రామంలో పూలే చిత్రపాటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్వీ నాయకులు

చౌటకూర్ : తహసీల్‌లో పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న తహసీల్దార్ అనుదీప్

అందోల్ :జోగిపేటలో పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కల్హేర్‌లో మమత్మ జోతిబాపులే జయంతి వేడుకలు నిర్వహిస్తున్న వివిధ పార్టీల నాయకులు

వర్క్‌షాప్‌పై అవగాహన

చౌటకూర్, ఏప్రిల్ 11 : మండలంలోని సుల్తాన్‌పూర్ జేఎన్టీయూ ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం వర్క్‌షాప్ నిర్వహించారు. సివిల్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఆడిటోరియంలో నిర్వహించిన ఈ వర్క్‌షాప్‌లో కళాశాల ప్రిన్సిపాల్ నరసింహ విద్యార్థులకు అవగాహన కల్పించారు. వైస్ ప్రిన్సిపాల్ రాఘవేందర్ రావు, ఇంజినీర్ సునీత, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

శుభాకాంక్షలు

అమీన్‌పూర్ తహసీల్దార్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన వెంకట్‌స్వామిని శుక్రవారం భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయ చైర్మన్ సుధాకర్ యాదవ్,మాజీ కౌన్సిలర్లు మున్నా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కమిటీ సభ్యులు, నాయకులు ఉన్నారు.

-అమీన్‌పూర్, ఏప్రిల్ 11

చౌటకూర్ తహసీల్దార్‌గా అనుదీప్ బాధ్యతల స్వీకరణ

బాధ్యతలు స్వీకరిస్తున్న అనుదీప్

చౌటకూర్, ఏప్రిల్ 11 : చౌటకూర్ మండల తహసీల్దార్‌గా అనుదీప్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ తహసీల్దార్‌గా పనిచేసిన మన్నె కిరణ్ కుమార్ కంది నాయబ్ తహసీల్దార్‌గా బదిలీ అయ్యారు. ఆయన బదిలీ కావడంతో జిల్లా పౌర సరఫరాల విభాగంలో నాయబ్ తహసీల్దార్‌గా పనిచేస్తున్న అనుదీప్‌ను చౌటకూర్ పూర్తి స్థాయి తహసీల్దార్ బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన తహసీల్దార్ అనుదీప్ మాట్లాడుతూ ధరణి పెండింగ్ సమస్యలు వంటి సమస్యల పరిష్కరిస్తానని తెలిపారు.

రైల్వేగేటు మూసివేత

కోహీర్, ఏప్రిల్ 11 : కోహీర్ పట్టణంలోని రైల్వే గేటు నంబర్ 24ను మూసివేస్తామని శుక్రవారం రైల్వే శాఖ సీనియర్ సెక్షన్ ఇంజినీర్ వేణు తెలిపారు. 13 నుంచి 17వ తేదీ సాయంత్రం ఆరు గంటల వరకు రైల్వే లైన్‌కు మరమ్మతులు చేపడుతామన్నారు. ఇందుకు 24వ నంబర్ రైల్వే గేటును మూసివేస్తామని వాహనదారులు గ్రహించాలని కోరారు. రైల్వే శాఖ మరమ్మతులతో వాహనాల ట్రాఫిక్ జామ్ కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తహసీల్దార్ బాలశంకర్ పోలీసులను ఆదేశించారు.

వీధికుక్కదాడిలో చిన్నారికి గాయాలు

గుమ్మడిదల, ఏప్రిల్ 11 : వీధికుక్క దాడిలో ఓ చిన్నారికి గాయాలయ్యాయి. గుమ్మడిదల మున్సిపాలిటీ కేంద్రంలో చంద్రారెడ్డి గార్డెన్ సమీపంలో నివాసముంటున్న దేవునూరి ప్రభాకర్, మంజుల దంపతుల కూతురు పూజశ్రీ ఇంటుముందు ఆడుకుంటుండగా వీధికుక్క కరిచి తీవ్రంగా గాయాల పాలు చేసింది. మున్సిపాలిటీ కేంద్రంలో వీధికుక్కల బెడద అధికంగా ఉందని ఇక్కడి ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపాలిటీ అధికారులు స్పందించి వీధి కుక్కల బెడద నుంచి రక్షించాలని కోరుతున్నారు.

ఆకస్మిక తనిఖీ

పుల్కల్, ఏప్రిల్ 11 : విద్యార్థులు ధైర్యంగా పరీక్షలు రాయాలని ఎంఈవో శంకర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఉన్న కస్తూర్బా బాలికల పాఠశాలను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం పాఠశాల వంట గది, పరిసర ప్రాంతాల పరిశుభ్రతను చూసి సంతోషం వ్యక్తం చేశారు.

చిన్నారుల భద్రతపై దృష్టి పెట్టాలి

సంగారెడ్డి, ఏప్రిల్ 11 : ప్రభుత్వ అంగన్‌వాడీ కేంద్రాల్లో వార్షికోత్సవాన్ని నిర్వహించడం అభినందనీయమని డీడబ్ల్యూవో లలితకుమారి అన్నారు. శుక్రవారం పట్టణంలోని రాజంపేట, దళిత పీఎస్ కాలనీ, ఇందిరాకాలనీ, రాంచంద్రారెడ్డి కాలనీ, విజయనగర్ కాలనీల్లోని కేంద్రాల్లో వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆమె మాట్లాడారు. అంగన్‌వాడీ కేంద్రం నుంచి ప్రమోట్ అయి పాఠశాల వెళ్లే చిన్నారులకు ప్రశంసాపత్రాలతో పాటు సర్టిఫికెట్ అందజేశారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్ జయలక్ష్మి, అజీమ్ ఫౌండేషన్ ప్రతినిధి అఖిల, టీచర్లు పాల్గొన్నారు.

విస్తృతంగా వాహన తనిఖీలు

జహీరాబాద్, ఏప్రిల్ 11 : ఎస్సీ పారితోష్ పంకజ్ ఆదేశాల మేరకు శుక్రవారం సాయంత్రం మొగుడంపల్లి మండలంలోని మన్నాపూర్ చౌరస్తాలో పోలీసులు విస్తృతంగా వాహన తనిఖీలు చేపట్టారు. జహీరాబాద్ డీఎస్పీ రామోహ్మన్‌రెడ్డి ఆధ్వర్యంలో చిరాగ్‌పల్లి పోలీసులతో కలిసి వాహనాల తనిఖీలు చేశారు. తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. జహీరాబాద్ పట్టణ సీఐ శివలింగం, చిరాగ్‌పల్లి ఎస్ రాజేందర్‌రెడ్డి, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన కల్పించాలి

సంగారెడ్డి, ఏప్రిల్ 11 : చిన్నతనంలోనే విద్యార్థులకు చదువుపై అవగాహన కలిగిస్తే భవిష్యత్‌లో ఉన్నత చదువులు చదివి ప్రయోజకులు అవుతారని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి రమేశ్ సూచించారు. శుక్రవారం మండలంలోని కొత్లాపూర్ గ్రామ శివారులో ఉన్న మహాత్మా జ్యోతిబా పూలే బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థినులకు చట్టాలపై అవగాహన కల్పించారు. ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు ఉన్నారు.

జిన్నారం మండలాన్ని మున్సిపాలిటీగా మార్చొద్దు

బీఆర్ఎస్ పటాన్ చెరువు ఇన్‌చార్జి ఆదర్శ్ రెడ్డి

జిన్నారం, ఏప్రిల్ 11 : గ్రామీణ ప్రాంతమైన జిన్నారం మండలాన్ని మున్సిపాలిటీగా మార్చొద్దని బీఆర్ఎస్ పటాన్‌చెరు నియోజకవర్గ ఇన్‌చార్జి ఆదర్శ్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిన్నారం మండల కేంద్రంలో మాజీ జడ్పీటీసీ కొలను బాల్‌రెడ్డి, రాష్ట్ర యువత నాయకులు వెంకటేశం గౌడ్ ఆధ్వర్యంలో మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలతో కలిసి పెద్ద ఎత్తున నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్‌తో కలిసి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ మేరకు అంబేద్కర్ రస్తాలో గల విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం పార్టీ శ్రేణులతో కలిసి తహసీల్ కార్యాలయానికి ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. తహసీల్దార్ భిక్షపతికి పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తల సమక్షంలో వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం మండల ప్రజా పరిషత్తు కార్యాలయ ప్రాంగణం ముందు బైఠాయించి ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో నియోజకవర్గ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ 10గ్రామ పంచాయతీలతో పూర్తిగా గ్రామీణ ప్రాంతమైన జిన్నారం మండలాన్ని మున్సిపాలిటీగా మార్చవద్దని ప్రభుత్వాన్ని కోరారు. ఎంపీడీవో అరుణారెడ్డిని కలిసి ఈ మేరకు వినతి పత్రాన్ని అందజేశారు. నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



తహసీల్దార్ భిక్షపతికి వినతి పత్రాన్ని అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నీటి కోసం రోడ్డెక్కిన గ్రామస్తులు

సిరిపురలో నీటికోసం రోడ్డెక్కి ఆందోళన చేసిన గ్రామస్తులు

హత్నూర, ఏప్రిల్ 11 : కొన్ని రోజులుగా గ్రామంలో తీవ్ర నీటి సమస్య నెలకొందని నిరసిస్తూ సంగారెడ్డి జిల్లా హత్నూర మండ లం సిరిపురం గ్రామస్తులు రోడ్డెక్కి ఆందోళన చేపట్టా రు. వేసవికాలం కావడంతో నీటి వాడకం ఎక్కువగా ఉండడంతో నల్లల ద్వారా వచ్చే నీరు సరిపోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు.గ్రామంలో రెండు వాటర్ ట్యాంకుల ద్వారా మిషన్ భగీరథ నీరు సరఫరా చేస్తున్న ప్రజల అవసరాలు తీర్చలేక పోతున్నాయన్నారు.అడపాదడపా మరమ్మత్తుల పేరుతో మిషన్ భగీరథ నీరు సైతం సక్రమంగా అందడం లేదని దీంతో తాగునీటి ఎద్దడి తీవ్రంగా ఉంటుందని గ్రామస్తులు ఆరోపించారు. కాగా గ్రామంలో కొందరు నల్లాలకు బిగించిన చర్రాలు తీసివేయడంతో వారి వెనక ఉన్న ఇండ్లకు నీరు అందడం లేదన్నారు. గ్రామంలో నెలకొన్న నీటి సమస్య పరిష్కరించాలని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లాన ప్రయోజనం లేదని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామం లో ఎదురవుతున్న తాగునీటి ఇబ్బందులు తొలగించాలని, నల్లాల ద్వారా మిషన్ భగీరథ నీరు సక్రమంగా అయ్యేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

ఎల్కతుర్తి సభ విజయవంతం చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్

రాయికోడ్, ఏప్రిల్ 11 : ఉమ్మడి వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు రాయికోడ్ మండలం నుంచి అధిక సంఖ్యలో తరలిరావాలని అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఇటిక్యాపల్లి గ్రామంలోమాజీ సర్పంచ్ విఠమ్మ కిష్టారెడ్డి అధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యాకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ నెల 27న మండల కేంద్రంలో పార్టీ జెండాను ఆవిష్కరించి, ముఖ్య కార్యకర్తలు సభకు హాజరుకావాలన్నారు. రజతోత్సవ సభవాల్ పోస్టర్‌ను అవిష్కరించారు. అనంతరం గ్రామంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు సంగన్న ఇటీవల అనారోగ్యానికి గురైన విషయం తెలుసుకొని అయనను పరామర్శించారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు విఠల్,వరం వైస్ చైర్మన్ తుకారం, మాజీ ఎంపీపీ కో–ఆప్షన్ సభ్యుడు అబెదాలి, నాయకులు మైయిబుబ్‌పాటిల్, మాజీ ఎంపీటీసీ నిరంజన్,మాజీ సర్పంచ్‌లు విఠమ్మకిష్టారెడ్డి, హనుమంతు, ప్రవీణ్‌కుమార్, రవీందర్,చంద్రశేఖర్,నర్సింహులు, నాయకులు మల్లేశం,సల్లావుద్దీన్,కిష్టారెడ్డి, మల్లేశం, వెంకట్ రెడ్డి,రాజు,బస్వరాజు,మలుపాటిల్,అంజి,వెంకట్‌రెడ్డి ఉన్నారు.

జిన్నారంలో..

జిన్నారం, ఏప్రిల్ 11 : ఈనెల 27న హనుమకొండ జిల్లాలోని ఎల్కతుర్తిలో నిర్వహించే బిఆర్ఎస్ రజతోత్సవ మహాసభను తరలిరావాలని పటాన్‌చెరు నియోజకవర్గ ఇన్‌చార్జి ఆదర్శ్ రెడ్డి, కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, జిన్నారం మాజీ జడ్పీటీసీ కొలను బాల్‌రెడ్డి, రాష్ట్ర యువత నాయకులు వెంకటేశం పిలుపునిచ్చారు. శుక్రవారం జిన్నారం మండల కేంద్రంలో వాల్ రైటింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

వాల్ రైటింగ్‌ను ప్రారంభిస్తున్న ఆదర్శ్ రెడ్డి

తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి

సంగారెడ్డి, ఏప్రిల్ 11 : ప్రజలకు తాగునీటి కష్టాలు రాకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి సాయిబాబా డీఎల్‌పీవోలు, ఎంపీవోలు, పంచాయతీ కార్యదర్శులతో టెలికాన్ఫరెన్స్‌లో ఆదేశించారు. శుక్రవారం పట్టణంలోని కటెక్టరేట్‌లో జిల్లా పంచాయతీ కార్యాలయం నుంచి డీపీవో మాట్లాడారు. టెలికాన్ఫరెన్స్‌లో పంచాయతీ కార్యదర్శులు, ఎంపిఓలు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల బిల్లులు చెల్లించాలి

రామేశ్వరంబండలో బిల్లులకోసం అడుగుతున్న లబ్ధిదారులు

పటాన్‌చెరు రూరల్, 11 : ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు వేగవంతం చేయాలని రామేశ్వరంబండకు వచ్చిన మండల అధికారులను గ్రామస్తులు బిల్లుల కోసం నిలదీశారు. శుక్రవారం పటాన్‌చెరు మండలం రామేశ్వరంబండలోని గ్రామ పంచాయితీలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి తహసీల్దార్ రంగారావు, ఎంపీడీవో యాదగిరి, ఎంపీవో హరిశంకర్‌గౌడ్, హౌసింగ్ ఈఈ రవీందర్, గ్రామ నాయకుడు సోమిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రక్రియ ప్రారంభించి పునాది దశను దాటిన వారికి బిల్లులు రాకపోవడంపై లబ్ధిదారులు అధికారులను నిలదీశారు. త్వరలో మీకు బిల్లులు వస్తాయని శాంతపర్చారు. గ్రామంలో 67 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని వారందరూ త్వరలో నిర్మాణాలు ప్రారంభించాలని ఎంపీడీవో కోరారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ సీసీ నవీన్, గ్రామ కార్యదర్శి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ఇసుక బజార్‌కు స్థల పరిశీలన

అమీన్‌పూర్,ఏప్రిల్ 11 : ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న ఇసుక బజార్ (సాండ్ బ్యాంకు)ల కోసం శుక్రవారం అమీన్‌పూర్‌లో తహసీల్దార్ వెంకట్ స్వామితో పాటు మైనింగ్ అధికారులు స్థలాన్ని పరిశీలించారు. మున్సిపల్ పరిధిలోని నవ్యనగర్ రోడ్డు పక్కన సర్వేనంబర్ 993 ప్రభుత్వ స్థలాన్ని (సుమారు 10 ఎకరాల) సందర్శించి పరిశీలించినట్లు పేర్కొన్నారు. ఆర్ఐలు రఘునాథ్‌రెడ్డి, శ్రీమాన్‌రాజు ఉన్నారు.

ఆలయంలో వెండి, బంగారు ఆభరణాలు చోరీ

మునిపల్లి, ఏప్రిల్ 11 : మండల పరిధిలోని చిన్నచెల్మడ గ్రామంలోని దుర్గామాత ఆలయంలో వెండి, బంగారు ఆభరణాలను చోరీ చేసిన వ్యక్తులను పట్టుకొని చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మునిపల్లి ఎస్సై రాజేశ్ నాయక్ తెలిపారు. శుక్రవారం మండలంలోని బుధేరా పోలీస్ స్టేషన్లో ఎస్సై మాట్లాడుతూ గురువారం రాత్రి చిన్నచెల్మడ గ్రామ శివారులో గల దుర్గ మాత ఆలయంలో అమ్మవారికి అలంకరించిన వెండి,బంగారు అభరణాలను గుర్తుతెలియాని వ్యక్తులు దొంగలించినట్లు స్థానికులు శుక్రవారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. చిన్నచెల్మడ దుర్గామాత మందిరంలో క్లూస్ టీమ్ సాయంతో తనిఖీలు చేసినట్లు తెలిపారు. ప్రతి మందిరంలో సంబంధిత ఆలయ కమిటీ సభ్యులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే దొంగతనాలు అరికట్టవచ్చునన్నారు.

గంజాయి కేసులో ఇద్దరికి పదేండ్లు జైలు

రామచంద్రాపురం,ఏప్రిల్ 11 : గంజాయి సరఫరా చేస్తున్న కేసులో ఇద్దరు నేరస్తులకు జిల్లా సెషన్ కోర్టు పదేండ్లు జైలు శిక్ష విధిస్తు తీర్పుని వెల్లడించింది. వివరాలోకి వెళ్లితే.. మహారాష్ట్రకు చెందిన కార్తీక్ రవికిరణ్ దేశ్‌ముఖ్, కమల్ సంజయ్ సిర్సత్ ఇద్దరు 2023 సెప్టెంబర్‌లో అరకు ఏజెన్సీ నుంచి మహారాష్ట్రకు ఫోర్డ్ కారులో కొల్లూర్ ఓఆర్ఆర్ మీదుగా గంజాయి తరలిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు వాహనాని పట్టుకొని తనిఖీ చేశారు. అందులో 125 కేజీల గంజాయి లభించడంతో నేరస్తులు ఇద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించారు. ఈ కేసులో జిల్లా మొదటి అడిషనల్ సెషన్ కోర్టు జడ్జి జయంతి పూర్వాపరాలు పరిశీలించి నేరం రుజువు కావడంతో నేరస్తులు ఇద్దరికి పదేండ్లు జైలు శిక్షతో పాటు ఇద్దరికి రూ.లక్ష చొప్పున జరిమానా విధిస్తు తీర్పుని వెల్లడించారు.

ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన పలువురికి సన్మానం

జహీరాబాద్, ఏప్రిల్ 11 : ఇటీవల ప్రభుత్వ ఉద్యోగాలను సాధించిన పలువురికి ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. శుక్రవారం జహీరాబాద్ పట్టణంలోని ముదిరాజ్ భవన్‌లో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు పటోళ్ల గోపాల్ మాట్లాడుతూ ముదిరాజ్ కులానికి చెందిన పలువురు ప్రభుత్వ ఉద్యోగాలను సాధించడం సంతోషంగా ఉందన్నారు. నాయకులు సంగప్ప, శ్రీశైలం, దత్తాత్రి, శంకర్, రవి, నర్సింహులు, శ్రీను, రాములు, ప్రదీప్, మల్లికార్జున్ పాల్గొన్నారు.



ప్రభుత్వ ఉద్యోగాలను సన్మానిస్తున్న ముదిరాజ్ సంఘం నాయకులు

రైతులకు నష్ట పరిహారం అందించాలి

నిజాంపేట్, ఏప్రిల్ 11 : సంగారెడ్డి జిల్లా నిజాంపేట్ మండల పరిధిలోని మునిగెపల్లి, బాచేపల్లి, నిజాంపేట్ గ్రామాల్లో గురువారం సాయంత్రం వీచిన ఇదురు గాలులు వడగండ్ల వానకు పంట దెబ్బతిన్నది. నష్ట పరిహారం అందించాలని రైతులు వ్యవసాయ అధికారులు ఏవో ఆసియాబేగం, ఏఈవో వంశికృష్ణకు సమాచారం ఇవ్వగా శుక్రవారం వ్యవసాయ క్షేత్రాల వద్దకు వెళ్లి పరిశీలించారు. 45 ఎకరాల వరి 40 ఎకరాల మమిడి,15 ఎకరాల జామ పంట నష్టం వాటిల్లినట్లు తెలిపారు, ఈ నివేదికనుపై అధికారులకు పంపి నష్ట పరిహారం అందేలా చూస్తామన్నారు.

అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం

అమీన్‌పూర్, ఏప్రిల్ 11 : అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని సర్వేనంబర్ 12,30, 164, ప్రభుత్వ స్థలంలో అక్రమంగా నిర్మిస్తున్న కట్టడాలపై శుక్రవారం రెవెన్యూ అధికారులు జేసీబీలతో కూల్చివేత పరంపర కొనసాగించారు. అందుకు తహసీల్దార్ వెంకట్ స్వామి మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాల్లో ఎక్కడైనా అక్రమంగా నిర్మాణాలు చేపట్టిన కూల్చివేతలతోపాటు చట్టపమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు రఘునాథ్‌రెడ్డి, శ్రీమాన్‌రాజ్ ఉన్నారు.

అలీ నగర్‌లో అక్రమ నిర్మాణాల కూల్చివేత

జిన్నారం ఏప్రిల్ 11: అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని ఈనెల 9న 'నమస్తే తెలంగాణ' దిన పత్రికలో ప్రచురితమైన కథనానికి రెవెన్యూ అధికారులు స్పందించారు. జిన్నా రం మండలం గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని అలీనగర్ సర్వేనెంబర్ 27లో జోరుగా సాగుతున్న అక్రమ నిర్మాణాలపై తహసీల్దార్ భిక్షపతి ఆదేశాల మేరకు ఆర్ఐ జయప్రకాశ్ నారాయణ ఆధ్వర్యంలో శుక్రవారం కూల్చివేతలు చేపట్టారు. సిబ్బంది పాల్గొన్నారు.

నాణ్యతా ప్రమాణాలతో రోడ్డు నిర్మించాలి

కమిషనర్‌కి వినతిపత్రం అందజేస్తున్న పీపుల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు తిరుమల్ రెడ్డి

అమీన్‌పూర్ ఏప్రిల్ 11: పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా అమీన్‌పూర్ నుంచి చందానగర్ వరకు ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న రోడ్డు పనులు నాణ్యతగా చేపట్టాలని అమీన్‌పూర్ పీపుల్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు తిరుమల్ రెడ్డి కోరారు. శుక్రవారం వాళ్లు కాలనీవాసులతో పాటు ఆయన కమిషనర్ జ్యోతి రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. రోడ్డు మధ్యలో స్తంభాలను తొలిగించాలన్నారు. పీపుల్స్ అసోసియేషన్ సభ్యులు వెంకటకృష్ణ, రఘు, పుల్లారెడ్డి, మహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిమ్జ్ ప్రాజెక్టుకు భూములు ఇవ్వం

జహీరాబాద్ ఆర్డీవో రాంరెడ్డికి వినతి పత్రాన్ని అందజేసిన నిమ్జ్ ప్రాజెక్టు భూబాధితులు

జహీరాబాద్, ఏప్రిల్ 11: నిమ్జ్ ప్రాజెక్టుకు భూములు ఇవ్వమని న్యాల్‌కల్ మండలంలోని పలు గ్రామాలకు చెందిన నిమ్జ్ భూబాధితులు జహీరాబాద్ ఆర్డీవో రాంరెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. శుక్రవారం స్థానిక మండలంలోని హద్నూర్, గుంజోట్టి, హుస్సేల్లి, మామిడ్గి తదితర గ్రామాలకు చెందిన నిమ్జ్ భూబాధితులు జహీరాబాద్ ఆర్డీవో కార్యాలయానికి వచ్చి వినతి పత్రాన్ని అందజేశారు. నిమ్జ్ ప్రాజెక్టు జాబితా నుంచి తమ భూములను తొలిగించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రాంచందర్, ఆయా గ్రామాలకు చెందిన బాధిత రైతులు పునీత్ దీక్షిత్, నారాయణరావు, గుండారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, గాలిరెడ్డి, శివరాజ్, రాములు, సంతోష్ పాల్గొన్నారు.

విద్యార్థులకు అస్వస్థత

అస్వస్థతకు గురైన విద్యార్థులు

జహీరాబాద్, ఏప్రిల్ 11 : మండలంలోని హోతికే గ్రామ శివారులోని తెలంగాణ బాలికల గురుకుల పాఠశాలలో శుక్రవారం రాత్రి ఏడుగురు విద్యార్థులు అస్వస్థతకు గురైయ్యారు. స్థానిక పాఠశాలలో చదువుకుంటున్న పలువురు విద్యార్థులు దగ్గు, దమ్ముతో అస్వస్థతకు గురైయ్యారు. వెంటనే విద్యార్థులను జహీరాబాద్ ప్రభుత్వ ఏరియా దవాఖానకు తరలించారు. దవాఖానలో విద్యార్థులకు మెరుగైన వైద్య పరీక్షలను చేశారు. కొందరూ విద్యార్థులు కోలుకోగా, మరి కొంత మంది విద్యార్థులు దవాఖానలోనే చికిత్స పొందుతున్నారు. విద్యార్థులు ఎందుకు అస్వస్థతకు గురయ్యారో తెలియరాలేదు.